# నారద భక్తి సూత్రములు



: వ్యాఖ్యాత :

'అభినవ వ్యాస' 'జ్ఞాన ప్రపూర్ణ'

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట

Phone : +91 80085 39770 / 08647 254716 / +91 98862 65225

Website : www.srichalapathirao.com

Please visit our website http://www.srichalapathirao.com to listen the discourses on Itihasas, Prakarana Texts, Bhakthi , Bhagavad Gita , Upanishads, Brahma Sutras, etc.

# నారద భక్తి సూత్రములు

## మొదటి అధ్యాయం

**సూత్రం : 1 : అధాతో భక్తిం వ్యాఖ్యాస్యామః ||**

అధః = ఇప్పుడు (ఇక ); అతః = అందువల్ల-(కాబట్టి);

భక్తిం = భక్తిని గూర్చి (భక్తి తత్వాన్ని గూర్చి); వ్యాఖ్యాస్యామః = చెబుతాము;

**భావం :-** ఇప్పుడు అందువల్ల భక్తిని గూర్చి వివరిస్తాము.

**సూత్రం : 2 : సాత్వ స్మిన్ పరమప్రేమ రూపా ||**

సా = ఆ భక్తి; తు = అయితే (నిశ్చయముగా); అస్మిన్ = దీనిలో (పరమాత్మయందు); పరమప్రేమ రూపా = ఉత్తమమైన ప్రేమరూపంగా ఉన్నది.

**భావం :-** (ఇప్పుడు భక్తిని గురించి వివరించబోతున్నాం. ఎటువంటి భక్తిని గురించి ?) ఆ భక్తి అయితే భగవంతునిపై ఉత్తమ ప్రేమ రూపమైనది.

**సూత్రం : 3 : అమృత స్వరూపాచ**

అమృత స్వరూపాచ=అమృత స్వరూపమైనది కూడా

**భావం :-** ఆ భక్తి అమృతస్వరూపమైనది, మోక్షస్వరూపమైనది.

**సూత్రం : 4 : యల్లబ్ధ్వా పుమాన్ సిద్ధోభవతి, అమృతోభవతి, తృప్తోభవతి**

యత్ = దేనిని (అమృతస్వరూపమైన భక్తిని); లబ్ధ్వా = పొందిన; పుమాన్ = మనుష్యుడు; సిద్ధోభవతి = సిద్ధుడగుచున్నాడు; అమృతో భవతి = అమరుడౌతాడు; తృప్తోభవతి = నిత్య సంతృప్తిని పొందుతాడు;

**భావం :-** అమృతస్వరూపమైన పరమప్రేమను పొంది(అట్టి భక్తిని)న మనుష్యుడు ముక్తిని పొందుతున్నాడు. అమృతత్వాన్ని పొందుతున్నాడు. తనలో తాను సంతృప్తి చెందుతున్నాడు.

**సూత్రం : 5 :యత్ ప్రాప్య నకించిత్ వాంఛతి న శోచతి**

**న ద్వేష్టి న రమతే న ఉత్సాహీ భవతి ||**

**భావం :-** అట్టి పరమ భక్తిని పొందిన తర్వాత ఇంక ఎట్టి దానిని కొరడు; (కోరిక ఏమాత్రం మిగిలిఉండదు) దేనికొరకు శోకించడు; ఎవరిని ద్వేషించడు; దేనియందును ఆసక్తిని చూపడు (దేనిలోనూ సంతోషిస్తూ ఉండడు); విషయబోగముల కొరకు ఏమాత్రం ప్రయత్నం చేయని వాడౌతాడు.

**సూత్రం : 6 : యత్ జ్ఞాత్వా మత్తో భవతి | స్తబ్ధో భవతి, ఆత్మారామో భవతి||**

**భావం :-** పరమ ప్రేమ రూపము - అమృత స్వరూపము అయిన భక్తిని పొందిన పరాభక్తుడు మత్తుడౌతున్నాడు ( ఉన్మత్తుడు ) స్తబ్ధుడు ( శాంతుడు ) అవుతున్నాడు. ఆత్మలో రమిస్తుంటాడు.

**సూత్రం : 7 : సా నకామయామానా నిరోధరూపత్వాత్ ||**

సా = ఆ పరాభక్తి; నిరోధరూపత్వాత్ = త్యాగరూపమైనది; కామయామానా న = కామనారహితం - కోర్కెలు లేనిది

**భావం :-** ఆ పరాభక్తి త్యాగరూపమైనది కామనలు లేనిది.

**సూత్రం : 8 : నిరోధస్తు లోక వేద వ్యాపార న్యాసః ||**

నిరోధః తు= నిరోధమనేది; లోక=లౌకిక; వేద = వైదిక ( మత ) వ్యాపార న్యాసః= కర్మల త్యాగమే.

**భావం :-** నిరోధమనేది లౌకిక-వైదిక కర్మలను త్యాగము చేయుటయే.

**సూత్రం : 9 : "తస్మిన్ అనన్యతా తద్విరోధిషు ఉదాసీనతాచ."**

తస్మిన్ = ఆ భగవంతునిలో; అనన్యతా = అన్యభావనలేని భక్తి; చ=మరియు; తద్ విరోధిషు = భగవంతునికి విరుద్ధమైన ప్రాపంచిక విషయాలలో; ఉదాసీనత = తటస్థవైఖరి, ఉపేక్షాభావం.

**సూత్రం : 10 : అన్యాశ్రయణాం త్యాగో2నన్యతా**

అన్యాశ్రయణాం = అన్య విషయాలను ఆశ్రయించుటను; త్యాగః = త్యజించుటయే; అనన్యతా=అనన్యమైన భక్తి

**సూత్రం : 11 : లోకవేదేషు తదనుకూలాచరణం తద్విరోధిషు ఉదాసీనతా**

లోక వేదేషు = లౌకిక, వైదిక కర్మలలో; తత్ అనుకూలాచరణం = భక్తికి అనుకూలమైన వాటిని చేయటం; తత్ విరోధిషు = భక్తికి వ్యతిరేకమైన వాటిలో; ఉదాసీనత = ఉపేక్షా భావంతో ఉండటం.

**సూత్రం : 12 :భవతు నిశ్చయ దార్ఢ్యా దూర్వ్ధం శాస్త్ర రక్షణం**

నిశ్చయ దార్ఢ్యాత్ ఊర్ధ్వం = అనన్య భక్తిని పొందాలని నిశ్చయించుకొన్న తర్వాత; శాస్త్ర రక్షణం భవతు = శాస్త్రోపదేశాలను పాటించాలి;

**సూత్రం : 13 : అన్యధా పాతిత్యాశంకయా ||**

అన్యధా = అలాగానిచో; పాతిత్యాశంకయా = పతనమగుట తధ్యం

**సూత్రం : 14 : లోకో2పి తావదేవ కింతు భోజనాది వ్యాపారస్త్వా శరీర ధారణావధి "**

లోకో అపి = లౌకిక కర్మలు కూడా; తావత్ ఏవ = బాహ్య ప్రపంచ జ్ఞానమున్నంత వరకు పాటించాలి. (అతీతావస్థ చేరుకోనేవరకు) భోజనాది వ్యాపారః తు = భోజనాది కార్యకలాపాలను; శరీర ధారణావధి = శరీర మున్నంత వరకు కొనసాగించాలి.

**సూత్రం : 15 : తల్లక్షణాని వాచ్యంతే నానామతభేదాత్**

నానా మత భేదాత్ = వివిధ మతానుసారము ( వేరువేరు అభిప్రాయాల ప్రకారం ); తత్ లక్షణాని = ఆ భక్తి యొక్క లక్షణాలు; వాచ్యంతే = వర్ణించబడుతున్నవి.

**సూత్రం : 16 : పూజాదిష్వను రాగ ఇతి పారాశర్య: ||**

పూజాదిషు = భగవంతుని పూజించుట యందు; అనురాగ = అనురాగమే (భక్తి); ఇతి = అని; పారాశర్య: = వేదవ్యాస మహర్షి మతం;

**భావం :-** భగవానుని పూజాదులలో అనురాగం-ప్రేమయే భక్తియని పరాశరనందనుడు వేదవ్యాసుని అభిప్రాయము.

**సూత్రం : 17 : కధా దిష్వితి గర్గ:**

కధా దిషు ఇతి = భగవంతుని కధలు చెప్పుట ,వినుట, స్తుతించుట, కీర్తించుట ( భక్తి యని ); గర్గః = గర్గ మహర్షి యొక్క అభిప్రాయం.

**సూత్రం : 18 : ఆత్మర త్య విరోధేనేతి శాండిల్య:**

ఆత్మరతి = ఆత్మయందు రమించుటలో; అవిరోధేన = ఆటంకం కలిగించని భక్తి; ఇతి = ఈ ప్రకారంగా; శాండిల్య: = శాండిల్య ఋషి యొక్క అభిప్రాయం.

**భావం :-** "ఆత్మరతి యందు విరోధంలేని భక్తియే నిజమైన భక్తి" యని శాండిల్యమహర్షి యొక్క అభిప్రాయము ఏకము, అఖండము అయిన శుద్ధ ఆత్మలో రమించుతయే ఆత్మరతియని, ఆ ఆత్మరతియందు నిత్యస్థితి కలిగియుండుటయే భక్తియని శాండిల్య ఋషి అభిప్రాయం.

**సూత్రం : 19 : నారదస్తు తదర్పితాఖిలా చారతా|**

**తద్విస్మరణే పరమ వ్యాకులతేతి ||**

నారదస్తు = నారదుని అభిప్రాయంలో; అఖిలాచారతా = సమస్త కర్మలను; తదర్పితా = భగవంతునికి అర్పించుట (మరియు) తద్విస్మరణే = కొంచెం సమయమైనా సరే భగవంతుని మరచిపోతే; పరమ వ్యాకులతా = ఎంతో వ్యాకులత చెందటమే భక్తి; ఇతి = అని -

**భావం :-** నారదమహర్షి అభిప్రాయంలో సమస్త కర్మలను భగవంతునికి అర్పించటం; భగవంతుని కొంచెంసేపైనా మరచిపోయినందుకు-విపరీతంగా వ్యాకులత చెందటమే - భక్తి అని-

**సూత్రం : 20 : అస్త్యేవమేవమ్ ( అస్తి ఏవమ్ ఏవమ్ )**

ఏవమ్ ఏవమ్ = ఇలాగ-ఇలాగనే; అస్తి = ఉన్నది;

**సూత్రం : 21 : "యధా వ్రజగోపికానాం"**

**భావం :-** బృందావనగోపికల వలె -

**సూత్రం : 22 : తత్రాపి న మాహాత్మ్య జ్ఞాన విస్మృత్యపవాద:**

తత్రాపి = అందులోకూడా (అట్టి సంపూర్ణ ప్రేమావస్థలో కూడా); మాహాత్మ్యజ్ఞాన విస్మృతి = భగవంతుని మహత్తుని తెలుసుకోలేకపోవటం అనేది; న అపవాద: = సరికాదు.-

**భావం :-** అట్టి సంపూర్ణ పరమప్రేమావస్థలోకూడా గోపికలయందు భగవంతుని మహత్తుకు సంబంధించిన జ్ఞానం లేదనుట సరికాదు. వారు భగవంతుని మహాత్యము తెలిసినవారేనని నిశ్చయము.

**సూత్రం : 23 : తద్విహీనం జారాణమివ.**

తత్ విహీనం = అదిలేని భక్తి. (భగవంతుని మహిమ గురించి తెలుసుకోలేని భక్తి); జారాణం ఇవ = జారులలో ఉండే ప్రేమలాంటిదే-

**భావం :-** భగవత్ మహిమగురించి తెలియకుండా చూపే భక్తి జారిణులలో ఉండే ప్రేమలాంటిదే-

**సూత్రం : 24 : నాస్త్యేవ తస్మిన్ తత్సుఖ సుఖిత్వం"**

తస్మిన్ = ఆ జారిణుల ప్రేమలో; తత్ సుఖ సుఖిత్వం = తన ప్రియతమునికి కలిగే సుఖం వల్ల తాము ఆనందించటం; నాస్తి ఏవ = లేనేలేదు.

**భావం :-** జారిణులు తమ ప్రియునికి సుఖాన్ని కలిగించి-వారి సుఖానుభూతి వల్ల ఆనందించటం అనేది ఉండనే ఉండదు.

# అధ్యాయం : 2 : స్వరూపం

**సూత్రం : 25 :సాతు కర్మ జ్ఞాన యోగేభ్యో 2 ప్యధి క తరా ||**

సాతు = ఆ పరాభక్తి అయితే; కర్మ జ్ఞాన యోగేభ్యః అపి = కర్మ మార్గం, జ్ఞాన మార్గం, యోగ మార్గం కన్నా కూడా; అధికతరా = అత్యంత శ్రేష్ఠమైనది.

**భావం :-** ఆ పరాభక్తి నిశ్చయముగా కర్మమార్గము కన్న-జ్ఞానమార్గము కన్న-యోగ మార్గం కన్నను కూడా అత్యంత శ్రేష్టమైనది . ( గొప్పది)

**సూత్రం : 26 :ఫల రూపత్వాత్.**

**భావం :-** పరా భక్తి స్వయంగా ఫల రూపమే

**సూత్రం : 27 : ఈశ్వర స్యాప్యభిమాన ద్వేషిత్వాత్ దైన్య ప్రియత్వాచ్చ||**

ఈశ్వరస్య = భగవంతునికి; అపి = కూడా; అభిమాన ద్వేషిత్వాత్ = అభిమానమునందు ద్వేషము; దైన్య ప్రియత్వాత్ = దీనత్వము నందు ప్రియ భావము.

**భావం :-** భగవంతునికి కూడా అభిమానమునందు ద్వేషము-దీనత్వము నందు ప్రియభావము ఉండును. పరా భక్తిలో అభిమానముండదు, దీనత్వమే కనుక భగవంతునికి పరాభక్తుడు ప్రియుడు, కనుక పరా భక్తి శ్రేష్టం.

**సూత్రం : 28 : తస్యా: జ్ఞానమేవ సాధన మిత్యేకే**

తస్యా: = అట్టి భక్తికి; జ్ఞానం ఏవ = జ్ఞానం మాత్రమే; సాధనం = సాధనమని; ఇతి = ఈ ప్రకారంగా; ఏకే = కొందరి అభిప్రాయము.

**భావం :-** అట్టి పరాభక్తికి జ్ఞానమే ముఖ్యసాధనం అని కొందరి అభిప్రాయం.

**సూత్రం : 29 : అన్యో న్యాశ్రయత్వ మిత్యన్యే ||**

అన్యోన్యాశ్రయత్వం = భక్తి - జ్ఞానములు ఒకదానినొకటి ఆశ్రయించుకొని ఉండును; ఇతి అన్యే = ఈ ప్రకారంగా కొందరి అభిప్రాయం.

**సూత్రం : ౩౦ : స్వయం ఫలరూపతేతి బ్రహ్మకుమారా:**

బ్రహ్మ కుమారా: = బ్రహ్మ మానస పుత్రులైన సనకసనందనాదులు; స్వయం ఫలరూపత = భక్తి అనేది స్వయంగా ఫలస్వరూపమే; ఇతి = అన్నారు.

**సూత్రం : ౩1 : రాజ గృహ భోజనాదిషు తదైవ దృష్టత్వాత్||**

**భావం :-** రాజు-గృహము-భోజనం-ఈ మూడు, భక్తి ఫలస్వరూపమే అనుటకు దృష్టాంతములుగా ఇవ్వబడినవి-(భక్తి ముక్తియేనని తెలుపుటకు)

**సూత్రం : ౩2 : న తేన రాజా పరితోష: క్షుధా శాంతిర్వా ||**

తేన = ఈ కేవల జ్ఞానంవలన; రాజాపరితోష: = రాజానుగ్రహం; క్షుధా శాంతిర్వా = ఆకలి తీరుట; న = కలుగదు-

**భావం :-** కేవల జ్ఞానం వలన రాజానుగ్రహము లభించదు. ఆకలి తీరుట అనే తృప్తి కలగదు.

**సూత్రం : ౩౩ : తస్మాత్సైవ గ్రాహ్య ముముక్షుభి:**

తస్మాత్ = కాబట్టి; ముముక్షుభి: = మోక్షాపేక్ష గల వారికి; స ఏవ = భక్తి మార్గమే; గ్రాహ్య = చేపట్టదగినది-

**భావం :-** మోక్షార్థులైన వారు భగవంతుని యందు నిజమైన ప్రేమను-భక్తిని కలిగి ఉండటమే తగినది. భక్తి మార్గమే ఉత్తమోత్తమమైనది-

# అధ్యాయం : 3 : సాధన

**సూత్రం : ३4 : తస్యాః సాధనాని గాయం త్యా చార్యా:**

తస్యా: = ఆ భక్తికి; సాధనాని = సాధనలను, విధానాలను; ఆచార్యా: = గురువులు; గాయంతి = గానం చేయుదురు(అంటే చెప్పబోతున్నారు)

**భావం :-** ఆచర్యులైనవారు భక్తిని అభివృద్ధి చేసుకొనుటకు తగిన సాధనాలను గురించి చెప్పబోతున్నారు. సాధకుని యొక్క హృదయంలో భగవద్భక్తిని పెంపొందించటానికి-వారిని పరమ భక్తులుగా తీర్చిదిద్దటానికి అనేక విధములైన సాధనలను గూర్చి ఆచార్యులు నిరంతరము గానం చేస్తూ ఉంటారు.

**సూత్రం : ३5 : తత్తు విషయత్యాగాత్ సంగత్యాగాత్ చ.||**

తత్ = ఆ భక్తి సాధనం; తు = నిశ్చయంగా ; విషయత్యాగాత్ = ప్రాపంచిక విషయములను త్యజించుట; .సంగత్యాగాత్ చ = ప్రాపంచిక విషయములతో మనస్సుకు సంగభావం లేకుండుట కూడా

**భావం :-** భక్తి వృద్ధి చెందాలంటే శారీరకంగా విషయములను వదలాలి. మానసికంగా విషయాలతో సంగభావం పోవాలి.

**సూత్రం 36 :- అవ్యావృత భజనాత్**

**భావం :-** నిరంతర భజన వల్ల -

**సూత్రం (37):- లోకే2పి భగవద్ గుణ శ్రవణ కీర్తనాత్ ||**

లోకే అపి = లౌకిక వ్యవహారాలలో ఉన్నప్పుడు కూడా; భగవద్ గుణ శ్రవణ కీర్తనాత్ = భగవంతుని గుణాలను శ్రవణము చేయుట-కీర్తనము చేయుట- దీనివల్ల భక్తి వృద్ధి పొందుతుంది.

**సూత్రం(38):- ముఖ్యతస్తు మహత్కృపయై వ భగవత్కృపా లేశాద్వా ||**

ముఖ్యతఃతు = ముఖ్యముగానైతే; మహత్ కృపయైన = మహా పురుషుల కృప ద్వారా; వా = లేక; భగవత్ కృపా లేశాత్ = కొంచెమైనా భగవత్ కృప ద్వారా -(భక్తి సిద్ధించును)

**సూత్రం (39):- మహత్సంగస్తు దుర్లభోఽగమ్యోఽ మోఘశ్చ.**

మహత్ సంగః తు = మహాత్ముల సాంగత్యం నిశ్చయముగా; దుర్లభః = లభించుట చాల కష్టం; అగమ్యః = గ్రహించటం చాలా కష్టం; అమోఘః చ = అమోఘమైనది కూడా (వ్యర్థం కానిది కూడాను)

**సూత్రం . ( 40 ):- లభ్యతేఽపి తత్కృప యైవ ||**

అపి = అయినప్పటికీ; తత్ కృపయా ఏవ = ఆయన యొక్క కృపవల్లనే; లభ్యతే = మహాపురుషుల సాంగత్యం లభించును;

**<u>భావం :-</u>** భా = మహాపురుషుల సాంగత్యం దుర్లభం అయినప్పటికీ భగవంతుని కృప ఉన్నట్లయితే తప్పక లభిస్తుంది.

**సూత్రం ( 41 ) తస్మిన్ తజ్జనే భేదాభావాత్ ||**

తస్మిన్ = ఆ భగవంతుని యందు; తత్ జనే = ఆయన భక్తులయందు లేదా మహాత్ములయందు; భేద అభావాత్ = బేధంలేని కారణంగా- (పరస్పర అనుగ్రహం)

**సూత్రం . (42):- తదేవ సాధ్యతాం తదేవ సాధ్యతాం ||**

తత్ ఏవ = దానినే (ఆ మహాపుషుల సాంగత్యాన్నే); సాధ్యతాం = సాధించాలి;

**<u>భావం :-</u>** ఆ మహాపురుషుల సాంగత్యాన్నే సాదించాలి. దానినే సాధించాలి.

**సూత్రం ( 43 ):- దుస్సంగ: సర్వదైవ త్యాజ్య: :||**

దుస్సంగ: = చెడ్డ వారితో-చెడ్డ విషయాలతో సాంగత్యం; సర్వదా = అన్ని విధాలా; త్యాజ్య: ఏవ = విడిచిపెట్టవలసిందే.

**సూత్రం ( 44 ) :- కామక్రోధ మోహ స్మృతిభ్రంశ బుద్ధినాశ సర్వనాశ కారణత్వాత్**

కామ = కోరికలకు; క్రోధ = కోపానికి; మోహ = మోహానికి; స్మృతిభ్రంశ = జ్ఞాపక శక్తి నశించటానికి; బుద్ధినాశ = బుద్ధి చేడటానికి; సర్వనాశ = సర్వనాశనానికి; కారణ త్వాత్ = కారణ మౌతుంది గనుక.

**భావం :-** దుష్టులతో సాంగత్యం, కోర్కెలు, కోపం, మోహం, మరపు గలిగి బుద్ధి చెడి చివరకు సర్వనాశనానికి కారణమౌతుంది.

**సూత్రం ( 45 ):- తరంగాయితా అపీమే సంగాత్ సముద్రాయంతి**

ఇమే తరంగాయితా అపి = ఈ తరంగాలే (కామ క్రోధాలే); సంగాత్ = దుస్సాంగత్యంవల్ల పెద్ద అలలతో నిండిన సముద్రంలాగా వృద్ధి పొందును.

**భావం :-** మొదట చిన్న తరంగాలుగా ప్రారంభమయిన కామక్రోధాలు దుస్సాంగత్యం వల్ల పెద్ద అలలతో నిండిన సముద్రంలాగా వృద్ధి పొందుతాయి.

**సూత్రం : 46 : కస్తరతి కస్తరతి మాయామ్? య: సంగంత్యజతి ;**

**యో మహానుభావం సేవతే, నిర్మమో భవతి ||**

యః తరతి = ఎవడు తరించును?; మాయామ్ = మాయనుండి.

1. య : సంగం త్యజతి = ఎవడు సంగ భావాన్ని విడిచిపెడతాడో;

2. యో మహానుభావం సేవతే = ఎవడు మహానుభావులను సేవిస్తాడో;

3. నిర్మమో భవతి = 'నాది' యనెడి మమకారము తొలగిన వాడవుతున్నాడో (వాడు)

**సూత్రం. ( 47) యో వివిక్త స్థానం సేవతే: యోలోకబంధమున్మూలయతి;**

**యో నిస్త్రై గుణ్యోభవతి; యో యోగక్షేమం త్యజతి" ||**

**భావం :-** ఎవడు ఏకాంత ప్రదేశంలో నివశిస్తాడో, ఎవడు లౌకిక బంధాలను కూకటి వ్రేళ్ళతో పెకలించి వేస్తాడో; ఎవడు ౩ గుణముల కతీతుడగుచున్నాడో; ఎవడు లేని దానిని సంపాదించుకొనటం ఉన్నదానిని రక్షించుకొనటం అనేవానిని వదలి వేస్తున్నాడో అతడు మాయను తరించగలడు.

**సూత్రం ( 48 ) య: కర్మఫలం త్యజతి, కర్మాణి సన్న్యస్యతి: |**

**తతో నిర్ద్వంద్వో భవతి ||**

**భావం :-** ఎవడు కర్మ ఫలాన్ని విడిచి పెడుతున్నాడో, కర్మలను కూడా త్యాగము చేయుచున్నాడో (సన్యసించుచున్నాడో) దాని వల్ల అతడు ద్వంధములు లేని వాడగుచున్నాడు (శీతోష్ణ-సుఖదు:ఖాదులందు సమభావం కలవాడగుచున్నాడు).

**సూత్రం ( 49) :- వేదానపి సంన్యస్యతి కేవల మవిచ్ఛిన్నానురాగం లభతే ||**

వేదాన్ అపి = వేదములనుకూడా; సంన్యస్యతి = త్యాగము చేయుచున్నాడో (అతడు); కేవలం = నిర్మలమైన; అవిచ్ఛిన్న అనురాగం = అఖండమైన ప్రేమను (భక్తిని); లభతే = పొందుతాడు.

**సూత్రం ( 50 ) :- స తరతి స తరతి స లోకాం స్తార యతి ||**

స తరతి = అతడు తరించును; స = అతడు; లోకాం = లోకమును (అందరిని) ; తారయతి = తరింపజేయుచున్నాడు.

**భావం :-** పరాభక్తుడు తరిస్తాడు-తరిస్తాడు. అందరిని తరింపజేస్తాడు.

# అధ్యాయం : 4 : లక్షణం

**సూత్రం ( 51 ) :- అనిర్వచనీయం ప్రేమ స్వరూపం.**

**భావం :-** ప్రేమ స్వరూపం - పరాభక్తి వర్ణించ శక్యం గానిది.

**సూత్రం ( 52) :- మూకా స్వాదన వత్.**

**భావం :-** రుచిగల పదార్థాన్ని తిన్న మూగవాడు తన అనుభూతిని చెప్పలేనట్లుగ -

**సూత్రం ( 53 ) ప్రకాశతే క్వాపి పాత్రే**

పాత్రే = తగిన యోగ్యుని యందు; క్వ అపి = అప్పుడప్పుడు, అరుదుగా; ప్రకాశతే = ప్రకాశించును-ప్రకటనమగును-వ్యక్త్యమగును.

**భావం :-** ఈ ప్రేమ (ముఖ్య భక్తి) అప్పుడప్పుడు యోగ్యునియందు వ్యక్తమగు చుండును.

**సూత్రం (54) గుణరహితం; కామనారహితం; ప్రతిక్షణ వర్ధమానం;**
**అవిచ్ఛిన్నం; సూక్ష్మతరం; అనుభవరూపం.**

**భావం :-** ఈ స్వాభావిక ప్రేమ-ముఖ్య ప్రేమ ఎలాంటి గుణాలు లేనిది గనుక, ఏవిధమైన కోరికలు లేనిది గనుక; క్షణక్షణము అభివృద్ధి చెందునట్టిది గనుక, విచ్ఛిన్నము కానిది గనుక; సూక్ష్మాతి సూక్షం గనుక; అనుభవం ద్వారానే తెలిసేది గనుక (వర్ణించ శక్యంగానిదైనది)

**సూత్రం ( 55 ) :- తత్ ప్రాప్య తదేవావలోకయతి , త దేవశృణోతి,**
**తేదేవ భాషయతి, త దేవ చింతయతి ||**

తత్ ప్రాప్య = అట్టి భక్తిని పొందిన తర్వాత; తత్ ఏవ = దానినే (ఆ భగవంతునే); అవలోకయతి = చూచుచుండును; శృణోతి = వినుచుండును; భాషయతి = భాషించుచుండును; చింతయతి = చింతించుచుండును-మననము చేయుచుండును.

**భావం :-** అట్టి పరాభక్తిని పొందిన భక్తుడు అంతటా-అన్నింటా ఆ భగవంతునే చూస్తుంటాడు, ఆ భగవంతుని గురించే వింటాడు; ఆ భగవంతుని గురించే మాట్లాడుతాడు; ఆ భగవంతుని గురించే ఆలోచిస్తూ ఉంటాడు (మననం).

**సూత్రం ( 56 ) :- గౌణీత్రిధా, గుణభేదాత్-ఆర్తాది భేదాత్ వా ||**

గుణ భేదాత్ = గుణ భేదాలవల్ల (సత్వ-రజ-స్తమో); ఆర్తాదిభేదాత్ వా = లేదా ఆర్తాది భేదాలవల్ల (ఆర్తుడు-జిజ్ఞాసు-అర్థార్ధి భేదాలవల్ల) గౌణీ త్రిదా = గౌణ భక్తి మూడు విధములు-

**సూత్రం ( 57 ) : ఉత్తరస్మాత్ ఉత్తరస్మాత్ పూర్వపూర్వా శ్రేయాయ భవతి ||**

ఉత్తరస్మాత్-ఉత్తరాస్మాత్ = ఉత్తరోత్తరక్రమం కన్న; పూర్వపూర్వా = పూర్వాపూర్వ క్రమమున; శ్రేయాయ భవతి = ఉత్తమమైన భక్తి అవుతుంది

**భావం :-** ఉత్తరోత్తర క్రమం కన్నా – పూర్వ పూర్వక్రమంలో ఈ సాధారణ భక్తి శ్రేయస్కరమైనది .

**సూత్రం ( 58) :- అన్యస్మాత్ సౌలభ్యం భక్తా ||**

భక్తా = భక్తి మార్గం; అన్యస్మాత్ = ఇతర మార్గాలన్నింటి కన్న; సౌలభ్యం = సులభమైనది;

**సూత్రం ( 59) :- ప్రమాణాం తరస్యా నపేక్షత్వాత్ స్వయం ప్రమాణత్వాత్**

ప్రమాణ అంతరస్య = ఇతర ప్రమాణములు; అనపేక్షత్వాత్ = అవసరంలేనందువల్ల; స్వయం ప్రమానత్వాత్ = స్వయంగా అదే ప్రమాణం గనుక-

**భావం :-** భక్తి అనేది స్వయం ప్రమాణం. దానికి వేరే ప్రమాణాలు అవసరం లేదు.

**సూత్రం : ( 6o ):- శాంతి రూపాత్ పరమానంద రూపాత్ చ ||**

**భావం :-** అది (భక్తి) శాంతి స్వరూపము-పరమానంద స్వరూపము-

**సూత్రం ( 61 ) :- లోకహానౌ చింతా న కార్యా నివేదితాత్మ లోక వేద శీల త్వాత్ ||**

లోకహానౌ = లోక హాని గురించి - లౌకిక దుఖాల గురించి; చింతా = చింత; న కార్యా = ఉండనే ఉండదు; ఆత్మ, లోక వేద శీలత్వాత్ = తనను, తన అవసరాలను, తన సర్వ కర్మలను, తన ప్రవర్తనను అన్నింటిని; నివేదిత = భగవంతునికి సమర్పించియున్నందున -

**భావం :-** భక్తుడు తనను, ఈ లోకాన్ని, కర్మలను, తన ప్రవర్తనను సమస్తాన్ని ఆ భగవంతునికే సర్వ సమర్పణం చేసియున్నందున ఈ లోకంలోని దు:ఖాలకు చలించడు.

**సూత్రం ( 62 ) :- న తత్సిద్ధౌ లోకవ్యవహారో హేయః కింతు ఫలత్యాగ: తత్సాధనం చ కార్యమేవ. ||**

తత్ సిద్ధౌ = ఆ భక్తి సిద్ధించేంత వరకు; లోకవ్యవహార: = లౌకిక వ్యవహారములు; నహేయః = త్యాగం చేయవద్దు; కింతు = కాని; ఫలత్యాగ: = కర్మ ఫల త్యాగం చెయ్యాలి; చ = మరియు; తాత్సాధనం = ఆ భక్తి కొరకు సాధనలను; కార్యమేవచ = తప్పక చేయుచుండవలయును.

**భావం :-** భక్తి సిద్ధించేంత వరకు లోక వ్యవహారాలను వదల కూడదు. కాని భక్తి కొరకు సాధనలను మాత్రం చేస్తుండాలి. కర్మలు చేస్తున్నప్పటికీ కర్మ ఫలాలను మాత్రం త్యజించాలి.

**సూత్రం : ( 63 ) స్త్రీ, ధన, నాస్తిక, వైరి చరిత్రం న శ్రవణీయం.**

**భావం :-** స్త్రీ, ధన సంపదలు, నాస్తికుడు, శతృవు యొక్క చరిత్రను వర్ణనను వినకూడదు.

**సూత్రం ( 64 ) :- అభిమాన దంభాదికం త్యాజ్యమ్ ||**

**భావం :-** అభిమానం - దంభం మొదలైనవి త్యజింపదగినవి.

**సూత్రం ( 65 ) :- తదర్పితాఖిలాచార:సన్ కామక్రోధాభిమానాదికం తస్మిన్నేవ కరణీయం.**

అఖిల-ఆచార: సన్ తదర్పిత = అన్ని కర్మలను భగవంతునికే సమర్పించి; కామ క్రోధ - అభిమాన - ఆదికం = కామ, క్రోధ, అభిమానము మొ||గు వానిని కూడా; తస్మిన్ ఏవ కరణీయం = ఆ భగవంతునియందే చేయవలయును;

**సూత్రం ( 66 ) :- త్రిరూప భంగ పూర్వకం నిత్యదాస నిత్యకాంతా భజనాత్మకం ప్రేమ కార్యం ప్రేమైవ కార్యం ||**

త్రిరూప భంగ పూర్వకం = మూడు విధములైన భక్తిని దాటి; నిత్యదాస నిత్య కాంతా భజనాత్మకం = నిత్యమూ సేవకుడు యజమానిని, భార్య భర్తను సేవించినట్లు-ప్రేమించినట్లు; ప్రేమకార్యం = ప్రేమించాలి; ప్రేమ ఏవకార్యం = ప్రేమనే చూపాలి;

# అధ్యాయం : 5 : మహిమ

**సూత్రం ( 67 ) :- భక్తా ఏకాంతినో ముఖ్యా: ||**

ఏకాంతిన: భక్తా: = ఏకాంత భక్తులైనవారు (ఎవరైతే కేవలం ప్రేమార్ధం భగవంతుని ప్రేమిస్తారో, ఎవరియొక్క ఏకైక గమ్యం భగవంతుడో వారే); ముఖ్య: = ముఖ్యులు - శ్రేష్ఠులు.

**సూత్రం (68) :- కంఠావరోధ రోమాంచాశ్రుభి: పరస్పరం**

**లపమానా: పావయన్తి కులాని పృధివీంచ ||**

(అట్టి పరాభక్తులు)-కంఠావరోధ: = గద్గద స్వరంతో; రోమాంచ: = గగుర్పాటుతో; అశ్రుభి: = కన్నీరు కారుస్తూ; పరస్పరం లపమానా: = ఒకరితో నొకరు తడబడుచూ సంభాషిస్తారు; కులాని = వారు కులాన్ని; పృధివీంచ = ఈ ప్రపంచాన్ని కూడా; పావయంతి = పునీతం చేస్తారు;

**సూత్రం ( 69 ) :- తీర్ధీ కుర్వంతి తీర్థాని |** = తీర్థ స్థలాలను పవిత్రం చేస్తారు.

**సుకర్మీకుర్వంతి కర్మాణి |** = సమస్త కర్మలను పావనము చేస్తారు.

**సచ్ఛా స్త్రీ కుర్వంతి శాస్త్రాణి ||** = సమస్త శాస్త్రాలకు ప్రామాణ్యత కలిగిస్తారు.

**సూత్రం : ( 70 ) : తన్మయ: ||**

**భావం :-** భగవంతునిలో తన్మయులగుదురు.

**సూత్రం ( 71 ) :- మోదంతే పితరో నృత్యంతి దేవతా:**

**సనాధా చేయం భూర్భవతి ||**

**భావం :-** పితరులు సంతోషిస్తారు; దేవతలు ఆనందంతో నృత్యం చేస్తారు; ఈ పృధివికి (నాధుడు) రక్షకుడు లభిస్తాడు. (భక్తులవల్ల)

**సూత్రం ( 72 ) :- నాస్తి తేషు జాతి విద్యా రూప కుల ధన క్రియాది భేద: ||**

**భావం :-** ఆ భక్తులలో జాతి భేదం, విద్యా భేదం, రూప భేదం, కుల భేదం, ధన భేదం, పనుల భేదం అనేవి ఉండవు.

**సూత్రం ( 73 ) :- యతస్త దీయా: ||**

యత: = ఎందుకంటే; తదీయా: = భగవంతుని దృష్టిలో అందరూ సమానులే. భగవంతునికి సంబంధించినవారే.

**సూత్రం ( 74 ) : వాదో నావలంబ్య:**

వాద = వాదోపవాదములు; న అవలంబ్య = చేయరు;

**భావం :-** భక్తులైనవారు వృధాగా వాదోపవాదములు చేయరు.

**సూత్రం ( 75 ) :- బాహుళ్యావకాశత్వాత్ అనియ తత్వాచ్చ ||**

బాహుళ్య - అవకాశత్వాత్ = (వాదాలలో) అనేక విధాలైన భేదాభిప్రాయాలు తలెత్తుతాయి గనుకను; అనియతత్వాత్ చ = విషయం చివరకు అనిశ్చయంగానే మిగిలిపోతుంది గనుకను; (వాదవివాదాల జోలికి పోరాదు)

**సూత్రం ( 76 ) :- భక్తి శాస్త్రాణి మననీయాని తదుద్బోధక కర్మాణి కరణీయాని ||**

**భావం :-** భక్తి శాస్త్రాలను మననం చేస్తూ అవి ఉపదేశించిన కర్మలను చేయాలి.

**సూత్రం : (77) సుఖ దు:ఖేచ్ఛాలాభాది త్యక్తే కాలే**
**ప్రతీక్ష్య మాణే క్షణార్థమపి వ్యర్థం న నేయమ్ ||**

**భావం :-** సుఖము, దుఃఖము, కోరిక, లాభము మొదలైనవి పూర్తిగా విడిపోయే శుభ సమయం కోసం నిరీక్షిస్తూ (భగవంతుని భజించకుండా) అర్ధక్షణం కూడా వ్యర్థం చేయరాదు.

**సూత్రం ( 78) :- అహింస సత్య శౌచ దయాస్తి క్యాది చారిత్ర్యాణి పరిపాలనీయాణి.**

**భావం :-** అహింస, సత్యం, పరిశుభ్రత, దయ, భగవంతుని యందు విశ్వాసం మొదలగు సద్గుణ స్వభావములను అలవరచుకోవాలి.

**సూత్రం: ( 79 ) :- సర్వదా సర్వభావేన నిశ్చింతితై: భగవానేవ భజనీయ:**

సర్వదా = సర్వకాలములందు; సర్వభావేన = సర్వావస్థలయందు; నిశ్చింతితై: = నిశ్చింతతో; భగవాన్ ఏవ = భగవంతుని మాత్రమే; భజనీయ: = భజన చేయవలయును.

**భావం :-** సర్వకాల సర్వావస్థలయందు నిశ్చింతుడవై భగవానుని మాత్రమే భజింపవలయును.

**సూత్రం: (80) :- సకీర్త్యమానః శీఘ్రమేవా విర్భవతి అనుభావయతి చ భక్తాన్ ||**

సః = ఆయన (భగవంతుడు); కీర్త్యమానః = కీర్తించబడినవాడై; శీఘ్రమేవ = అచిరకాలంలోనే - త్వరలోనే; ఆవిర్భవతి = సాక్షాత్కరిస్తాడు; భక్తాన్ = భక్తులకు; అనుభావయతి = అనుభూతికి అందుతాడు.

**సూత్రం (81) :- త్రి సత్యస్య భక్తి రేవ గరీయసీ భక్తి రేవ గరీయసీ**

**భావం :-** మూడు సత్యములందు భక్తియే మహోన్నతమైనది-భక్తియే మహోన్నతమైనది.

**సూత్రం ( 82 ): - గుణమాహాత్మ్యాసక్తి , రూపాసక్తి, పూజాసక్తి, స్మరణాసక్తి, దాస్యాసక్తి, సఖ్యాసక్తి, వాత్సల్యాసక్తి, కాంతా సక్తి, ఆత్మనివేదనాసక్తి, తన్మయతాసక్తి, పరమవిరహాసక్తి, రూపా ఏకధా అపి ఏకాదశధా భవతి. ||**

**భావం :-**

1. భగవంతుని గుణములను, మహాత్మ్యమును కీర్తించుటయందు ఆసక్తి,
2. భగవంతుని దివ్యరూపమును ప్రేమించుట యందు ఆసక్తి,
3. భగవంతుని పూజ, ఆరాధనలయందు ప్రీతి,
4. భగవంతుని నిరంతరము స్మరణం చేయుట యందు ఆసక్తి,
5. భగవంతుని స్నేహభావముతో ప్రేమించుట యందు ఆసక్తి,
6. భగవంతుని సేవయందు-దాస్యము చేయుట యందు ఆసక్తి,

7. భగవంతుని పుత్రభావముతో ప్రేమించుట యందు ఆసక్తి,

8. భగవంతుని భర్తగా భావిస్తూ ప్రేమించుట యందాసక్తి

9. సర్వస్వము భగవంతుని పాదపద్మములందు సమర్పించుట యందాసక్తి.

1౦. భగవంతునిలో తన్మయులై యుండుటయందాసక్తి.

11. భగవంతుని వియోగము భరించలేక వ్యాకులత చెందుట యందాసక్తి.

ఇలా. భక్తి ఒక్కటే రూపమైనప్పటికీ 11 రూపాలుగా ఉంటాయి.

**సూత్రం ( 8౩ ) :- ఇత్యేవం వదంతి జన జల్ప నిర్భయాః ఏకమతాః కుమార - వ్యాస - శుక - శాండిల్య - గర్గ - విష్ణు - కౌండిన్య - శేషోద్ధవారుని - బలి - హనుమత్ - విభీషణాదయో భక్త్యా చార్యాః**

**భావం :-** సనత్ కుమారుడు, వేదవ్యాసుడు, శుక యోగీంద్రుడు, శాండిల్యుడు, గర్గమహర్షి, విష్ణు, కౌండిన్యుడు, ఆదిశేషువు, ఉద్ధవుడు, ఆరుణి, బలిచక్రవర్తి, హనుమంతుడు, విభీషణుడు మొదలగువారు భక్తి తత్వమును ప్రభోదించిన ఆచార్యులు. వీరు (జన జల్ప నిర్భయాః=) లోకుల నిందాస్తుతులకు బయపడక; (ఎకమతాః=) ఐక్యభావంతో (ఇత్యేవం వదంతి=) భగవద్భక్తియే శ్రేష్టమైనదని ఘోషించియున్నవారు.

**సూత్రం ( 84 ) :** **య ఇదం నారద ప్రోక్తం శివాను శాసనం**
**విశ్వసితి శ్రద్ధత్తే, స భక్తి మాన్ భవతి**
**సః ప్రేష్టం లభతే, సః ప్రేష్టం లభతే ఇతి ||**

యః = ఎవరు; శివాను శాసనం = శివుని ఆజ్ఞచే; ఇదం నారదం ప్రోక్తం = నారద మహర్షిచే చెప్పబడ్డ ఈ భక్తి సూత్రాలను; విశ్వసితి = విశ్వసించి; శ్రద్ధతే = శ్రద్ధ వహిస్తూ ఉంటాడో; సః = అతడు; భక్తిమాన్ భవతి = భక్తి పరుడైతున్నాడు; సః = అతడు; ప్రేష్టం లభతే = తన ప్రియతమ భగవానుని ప్రాప్తి పొందుతున్నాడు; సః ప్రేష్టం లభతే = అతడు తన జీవిత పరమావధి ఐన భగవత్ప్రాప్తిని పొందుతున్నాడు; ఇతి = అని (ఈ ప్రకారంగా)

: వ్యాఖ్యాత :

'అభినవ వ్యాస' 'జ్ఞాన ప్రపూర్ణ' బిరుదాంకితులు

# శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట

Phone : +91 80085 39770 / 08647 254716 / +91 98862 65225

Website : www.srichalapathirao.com